క్లుప్తంగా

సత్యనారాయణ మృతి బాధాకరం

స్టేషన్‌ఘన్‌పూర్: లయన్ మాచర్ల సత్యనారాయణ అకాల మృతి బాధాకరమని లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా మాజీ గవర్నర్ రాజిరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రానికి చెందిన లయన్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షుడు మాచర్ల సత్యనారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా అతడి స్మారకార్థం మండలంలోని శివునిపల్లిలో శుక్రవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ మాజీ గవర్నర్ కేసీ జాన్‌బన్నీ, ఎండీ.ఖాజామొహినొద్దీన్, డాక్టర్ ఆర్‌డీ చారి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గట్టు రమేష్‌గౌడ్, పి.వేణుగోపాలచారి, గన్ను రమేష్, అంబటి కిషన్‌రాజ్, గట్టు మనోహర్, గుండేటి సంపత్ పాల్గొన్నారు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

దేవరుప్పుల/ పాలకుర్తి టౌన్: ఎంపీ రాహుల్ గాంధీపై కేసు చూస్తుంటే సర్కారు కుట్రలు అప్రకటిత ఎమర్జెన్సీని తలపిస్తున్నాయని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజ శుక్రవారం ఒక ప్రకటనలో

'కంటి వెలుగు'కు ఆహ్వానం

దేవరుప్పుల : ఈ నెల 29 సింగరాజుపల్లిలో తలపెడుతున్న కంటివెలుగు శిబిరానికి హాజరు కావాలని శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఇంటింటా తిరిగి ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ విజయ్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ గోపాలుదాసు మల్లేషమ్, ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, ఎఎన్‌ఎం దేవేంద్ర, ఎంఎల్‌హెచ్‌టీ జషికా, వీఓఎల్ స్వామి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



దేవరుప్పుల : మండలంలోని పెద్దమడూరుకు చెందిన మాటూరు సోమయ్య తాటిచెట్టు పైనుంచి పడి శుక్రవారం తీవ్రగాయపాలయ్యాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలిసిన స్థానికుడు, సామాజిక కార్యకర్త బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో రూ.10 వేలు, క్వింటాల్ బియ్యాన్ని బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, నల్ల ఉమేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

'ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం'

దేవరుప్పుల : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రశ్నించే గొంతుకలపై పాలకవర్గాలు ఉక్కుపాదం మోపడం తగదని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ క్యూ న్యూస్ జర్నలిస్టు తీన్మార్ మల్లన్న అక్రమ అరెస్టు హేయమైన చర్య అన్నారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు అధికార దాహం కోసం చేపడుతున్న అప్రజాస్వామిక చర్యలను ప్రతి ఒక్కరు ఎండగట్టాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం

జనగామ రూరల్: పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 28, 29 వార్డుల్లో పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రను అమ్మబావి నుంచి ప్రారంభించారు. ఇంటింటికి రాహుల్ గాంధీ కరపత్రాలు పంపిణీ చేశారు. రానున్న కాలంలో ప్రజలే దగిన బుద్ధిచేపుతారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ రఘు, లింగాజీ, యరవి, ప్రవీణ్, వంగాల కళ్యాణి,జానిమియా, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్రం ఊరేగింపు

చిల్పూరు: మండలంలోని మల్కాపూర్‌లో ఈనెల 22 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఆర్‌జే యూత్, భజరంగ్‌దళ్, మేకింగ్ మై విలేజ్, శ్రీసీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సీతారాముల కల్యాణ పట్టాభిషేకం మహోత్సవంలో భాగంగా శుక్రవారం అర్చకులు చొల్లేటి రాజేశ్వరశర్మ వేద మంత్రాల నడుమ శ్రీచక్రాన్ని గ్రామంలో ఊరేగించారు. అనంతరం గ్రామ సమీపంలోని వలాద్రి చెరువు వద్ద ఈనెల 30న నిర్వహించే కల్యాణ స్థలంలో శ్రీచక్రాన్ని ఉంచారు. గ్రామానికి చెందిన తీగల రమేష్ ఆధ్వర్యంలో ఆలయ సెట్టింగ్ చేయించారు. సమావేశంలో సర్పంచ్ కొంగరి రవి, ఉప సర్పంచ్ బబ్బుల వంశి, ఎంపీటీసీ మునిపల్లి సుధాకర్, ఏడవెల్లి మాధవరెడ్డి, బబ్బుల శంకరయ్య, బోగి రాజయ్య, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యశ్వంత్‌రెడ్డి, వరప్రసాద్, అలుగు అశోక్, వెన్నం మాధవరెడ్డి తదితరులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కొడకండ్ల: రజకుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారపు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్‌లు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో రజక వృత్తిదారుల రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు.

బాధ్యత పెంచేందుకే అవార్డులు



అవార్డులు అందుకున్న సర్పంచ్, ఎంపీటీసీ, కార్యదర్శులతో జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య

చిల్పూరు: ప్రజాప్రతినిధులకు గ్రామాల అభివృద్ధిలో మరింత బాధ్యత పెంచడమే అవార్డుల ప్రధాన ఉద్దేశమని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నేషనల్ పంచాయతీ అవార్డుల కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి పురస్కారాల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఎంపీపీ సరిత అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్మన్‌తో పాటు ఎమ్మెల్యే రాజయ్య పాల్గొని మాట్లాడారు. పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాల్లో సమస్యలు తీరాయని అన్నారు. అనంతరం అవార్డులకు ఎంపికైన గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీ, ఉప సర్పంచ్, కార్యదర్శులను శాలువాలతో సన్మానించి మెమెంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓ మధుసూదన్, ఉపాధి ఏపీఓ మోహన్‌రావు, ఐకేపీ ఏపీఎం రమేష్‌కుమార్, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, రవి పాల్గొన్నారు.

లింగాలఘణపురం: గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గ్రామ సర్పంచ్‌లే కథానాయకులని, కార్యదర్శులు మేధావులని ఎమ్మెల్యే రాజయ్య కొనియాడారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయితీ పురస్కారాల అవార్డులను ఎంపీపీ చిట్ల జయశ్రీతో కలిసి అందజేసి, మాట్లాడారు. జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ మల్లికార్జున్, తహసీల్దార్ అంజయ్య పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: సీఎం కేసీఆర్ ద్వారానే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి జాతీయ పురస్కారాలకు ఎంపికైన గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలకు అభినందన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ రడపాక సుదర్శన్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కనకయ్య పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్: జాతీయ గ్రామ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. 15 గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులను ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, ఎంపీడీఓ అశోక్‌కుమార్‌లు ఘనంగా సన్మానించారు. ఈపురస్కారానికి ఎంపికైన గ్రామాలు పాలకుర్తి, విసునూరు, తీగారం, వల్మిడి, బమ్మెర, లక్ష్మీనారాయణపురం, అయ్యంగారిపల్లి, పెద్దతండా(బీ), సిరిసన్నగూడెం, రాఘవాపురం, గూడూరు, చెన్నూరు, తొర్రూరు, ముత్తారం గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు.

రఘునాథపల్లి: మండలంలోని మంగళిబండతండా, రఘునాథపల్లి, నిడిగొండ, మండలగూడెం, మాధారం, భాంజిపేట, అశ్వరావుపల్లి, కుర్చపల్లి, ఖిలాషాపూర్, కంచనపల్లి, ఆంధ్రతండా, ఎల్లారెడ్డిగూడెం ఉత్తమ గ్రామ పంచాయతీలకు మండల స్థాయి జాతీయ పురస్కార్ అవార్డులు వరించాయి. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, జెడ్పీటీసీ బొల్లం అజయ్, ఎంపీడీఓ హషిం, ఎంపీఓ వెంకటేశ్వర్లులు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పోకల శివకుమార్, ముప్పిడి శ్రీధర్, గుడి రాంరెడ్డి, విజయ, ఉత్తెపు ఉమారాణి, బిర్రు లక్ష్మి, గొరిగె భాగ్య, పద్మ తదితరులు ఉన్నారు.

దేవరుప్పుల : జాతీయ పంచాయతీల అవార్డుల ప్రదానోత్సవాల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం తొమ్మిది కేటగిరీల్లో 27 గ్రామ పంచాయతీలకు అవార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బస్వ సావిత్రి, జెడ్పీటీసీ పల్ల భార్గవి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ సురేష్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కూర్నాల రవి, ఈదునూరి రమాదేవి పాల్గొన్నారు.

కొడకండ్ల: శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రామారం, కొడకండ్ల, నర్సింగాపురం, ఏడునూతుల, పాఖాల, రంగాపురం, లక్ష్మక్కపల్లి, మొండ్రాయి, గుమ్మలబండ తండా పంచాయతీలకు అవార్డులు అందించారు. ఈ పురస్కారాలను ఎంపీపీ ధరావత్ జ్యోతి, ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందె యాకయ్య, ఎంపీడీఓ సురేందర్ నాయక్‌లు అందజేశారు. వైస్ ఎంపీపీ వీరస్వామి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మధుసూధన్, ఎస్టీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాములు, తహసీల్దారు చంద్రమోహన్, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ కుమారస్వామి ఉన్నారు.

నర్మెట: మండలంలోని పలు గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు ఉత్తమ అవార్డులను అందిస్తూ శుక్రవారం సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాజామొయినొద్దీన్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలువురు పాల్గొన్నారు.

తరిగొప్పుల: ప్రత్యేక రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకుసాగుతున్నాయని ఎంపీపీ అరితా అన్నారు. ఎంపీడీఓ జయరావు అధ్యక్షతన శుక్రవారం మండలకేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మండల స్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాలను ఆమె అందజేశారు. మండలకేంద్రం సర్పంచ్ దామెర ప్రభుదాస్, పంచాయతీ కార్యదర్శి బండి భాగ్యలక్ష్మి 4 ఉత్తమ పురస్కాలను అందుకొని ప్రథమ స్థానంలో, అబ్దుల్‌నాగారం సర్పంచ్ రమా సంపత్‌రెడ్డి, కార్యదర్శి లింగం, అక్కరాజుపల్లి సర్పంచ్ వీరేందర్, కార్యదర్శి అమరేందర్ 3 పురస్కాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, వైస్‌ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఎంపీటీసీ భూక్య జుంలాల్‌నాయక్, ఎంపీఓ అలాం తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: మండల కేంద్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులను శుక్రవారం అందించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ అధికారులు ప్రజాప్రతినిధులను సన్మానించి అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి, ఎంపీపీ నాగజ్యోతి పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై కేసు అమానుషం

స్టేషన్‌ఘన్‌పూర్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీపై అక్రమంగా కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. డివిజన్ కేంద్రంలో ఆమె శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. శిరీష్‌రెడ్డి, మహేందర్, ఎల్లయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం

పాలకుర్తి టౌన్: రాహుల్ గాంధీపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం పిరికిపంద చర్య అని టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. సత్యనారాయణ,పాలకుర్తి,కొడకండ్ల, దేవరుప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కృష్ణమూర్తి, నాయకులు భాస్కర్, మహ్మద్ జాకిర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి టౌన్: మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దేవరుప్పుల : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కుట్రలు కేసులు తగవని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు ఉప్పల సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని సీతారాంపురంలో మహాత్మ గాంధీ విగ్రహం ఎదుట శాంతియుత మౌన నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ హుస్సేన్, కాంగ్రెస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు సజ్జన్, షబ్బీర్, ధర్మాజీ, యాకస్వామి, బస్వ సత్తయ్య, రతన్, భాస్కర్, రవి, అనిల్, ప్రకాష్, ఉమేష్, శ్రీకాంత్, కిషన్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామంలో శుక్రవారం ఆలయ నిర్వాహక కమిటీ, దాతలు, గ్రామస్తుల సహకారంతో నిర్మిస్తున్న దుర్గామాత ఆలయ నిర్మాణానికి అర్చకుల వేద మంత్రాల నడుమ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా కమిటీ బాధ్యులు మాజీ సర్పంచ్ సాదం వెంకటయ్య, పట్టు కిరణ్‌రెడ్డిలు మాట్లాడుతూ.. ఉదయం గ్రామంలోని మహిళలు నీటి బిందెలతో డప్పు చప్పుళ్లమధ్య రాగా ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు తెలిపారు.

బచ్చన్నపేట: మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న మడివేలు యాచయ్య, ఈదమ్మల ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, కుల పెద్దలు మిన్నాలపురం చెన్నయ్య, పెనిమెల్లి వెంకటయ్య, సిద్దయ్య, సిద్దులు, శ్రీనివాస్, రమేష్, కేశయ్య పలువురు పాల్గొన్నారు.



శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామస్తులు

యువకుడి ఆత్మహత్య

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన పురుమాని సతీష్ (24) సికింద్రాబాదు బోయిన్‌పల్లిలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో శుక్రవారం తెల్లవారు జామున ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు గ్రామానికి చెందిన పురుమాని అయిలయ్య-రాధమ్మల చిన్నకుమారుడు సతీష్ గురుకుల హాస్టల్‌లో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం సాయంత్రం ఫోన్ చేసి ఆదివారం ఇంటికి వస్తానని చెప్పాడు. శుక్రవారం మధ్యాహ్న సమయంలో వేరే వ్యక్తులు ఫోన్ చేసి మీకుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని తెలుపడంతో తాము వెళ్లామని అతనికి ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేవని అనుమానాస్పదంగా ఉందంటూ అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేయగా అతని ఫోన్ స్వాధీనం చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం చేసి తమకు ఇచ్చారని తెలిపారు. కుమారునికి పెళ్లి సంబంధాలు చూస్తున్న క్రమంలో ఇలా జరిగిందంటూ రోధిస్తూ తెలిపారు. శుక్రవారం రాత్రి మృతదేహాన్ని గ్రామానికి తీసుకరాగానే సర్పంచ్ ఏదునూరి రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2వేలు అందజేశారు.

పోషకాహార లోపం లేకుండా చూడాలి

జనగామ రూరల్: పిల్లలకు పోషకాహార లోపం లేకుండా చూడాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నసీం ఉన్నిసా తెలిపారు. శుక్రవారం మండలంలోని గానుగుపహాడ్ ఉన్నత పాఠశాలలో పోషణ్ పర్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు శారీరక, మానసిక ఎదుగుదలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. ఈ సందర్భంగా పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం నవనీత, టీచర్లు శ్రీదేవి, పద్మ, అరుణ, ఆశ, సునిత తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ రోడ్ ఉన్నత పాఠశాలలో..

పట్టణంలోని స్టేషన్ రోడ్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసపోటీలు నిర్వహించారు.

జఫర్‌గఢ్: పౌష్టికాహారం ద్వారా పిల్లలు, కిశోరబాలికలు, తల్లులు ఆరోగ్యవంతులుగా తయారు కావాలని సర్పంచ్ తాటికాయల అశోక్ కోరారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు యార నీలమ్మ సోమిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ అనిత పాల్గొన్నారు. కాగా తమ్మడపల్లి (ఐ)లో జరిగిన పౌష్టికాహారం అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ గాదెపాక సునిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పూర్ణిమ

చిరు ధాన్యాలతో ఆరోగ్యం

బచ్చన్నపేట: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించేందుకు చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కవిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను అందరూ తీసుకోవాలని అందుకుగాను అందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేణు, అంగన్‌వాడీ టీచర్లు సుంకోజు రజిత, కవిత, రజినిబాలమణి, వనజ, జ్యోతి, విజయలక్ష్మి, కౌసల్య, లక్ష్మి, భాగ్యలక్ష్మి పలువురు పాల్గొన్నారు.

బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను ఎండగట్టాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: మతోన్మాద బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను ఎండగట్టాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను మండలంలోని ఇప్పగూడెంలో శుక్రవారం ఆవిష్కరించి, మాట్లాడారు. సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు బృందాలు జన చైతన్య యాత్రల పేరిట బస్సు యాత్ర నిర్వహిస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా ఈనెల 27న జిల్లా కేంద్రంలో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్, నాయకులు గట్ల కొండల్‌రెడ్డి, మల్లారెడ్డి, మంద మహేందర్, కుర్ర ఉప్పలయ్య, దైద రాములమ్మ, పరమేష్, సోమయ్య, నాగేష్, యాదగిరి, కిష్టయ్య, శ్రీను, రవి, సంపత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలు..

పాలకుర్తి: బీజేపీ -ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాద విధానాలను ఎండగట్టాలని సీపీఎం జిల్లా నాయకుడు సింగారపు రమేష్ అన్నారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో యాత్రకు సంబంధించిన కరపత్రాలను వీరనారి చిట్యాల అయిలమ్మ స్మారక భవనం ఎదుట ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. సీపీఎం ఆధ్వర్యంలో జరిగే యాత్రను విజయవంతం చేయాలని కోరారు. చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సోమ సత్యం, ముస్కు ఇంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

నర్మెట/ తరిగొప్పుల: సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా నాయకులు సుంచు విజేందర్, మండల నాయకులు చింతల బుచ్చయ్య, యాటెల్లి శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం యాత్ర పోస్టర్‌లను విడుదల చేశారు. యోహాన్, రమేష్, సమ్మయ్య, లచ్చి, బాలరాజు, కోటి, నర్సింహులు, రవి, భాస్కర్, పలువురు పాల్గొన్నారు.

ప్యాడ్లు, పెన్నుల బహూకరణ

జఫర్‌గఢ్/స్టేషన్‌ఘన్‌పూర్: హోప్ ఫర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, ఘన్‌పూర్ లయన్స్‌క్లబ్ సభ్యుడు కొడ లక్ష్మీనారాయణ కుమారుడు తరుణ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ జెడ్పీఎస్‌ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం గణేష్‌రెడ్డి మాట్లాడుతూ.. హోప్ ఫర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన ప్యాడ్లు, పెన్నులు ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, క్లబ్ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, సెక్రటరీ మధుసూదన్, విజయ్‌చందర్, దుస్స నరేష్ పాల్గొన్నారు.



జఫర్‌గఢ్ పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు

సంక్షిప్త సమాచారం..

బండా ప్రకాష్‌కు శుభాకాంక్షలు

రఘునాథపల్లి: శాసనమండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్‌ను ముదిరాజ్ సంఘం నాయకులు శుక్రవారం కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మండల ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి ఉత్తెపు సత్యనారాయణ, కట్ల సదానందం, పులి రజనీకాంత్, చొప్పరి సోమయ్య, తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చిల్పూరు: మాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని గ్రామ మాలకుల సంఘం అధ్యక్షుడు తుప్పరి ప్రవీణ్ అన్నారు. మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో శుక్రవారం గ్రామ మాలకుల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుప్పరి ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా కందుల బాలమల్లయ్య, సభ్యులుగా కందుల కనుకసేన, రమేష్, తుప్పరి స్వామి, రామయ్య, అంజయ్య, ప్రశాంత్‌లు ఎన్నికయ్యారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

లింగాలఘణపురం: బండ్లగూడెంకు చెందిన ముస్కు సత్తిరెడ్డి (65) ఈ నెల 16న రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. సత్తిరెడ్డి సైకిల్‌పై జనగామ వైపు వెళ్తుండగా వచ్చిన బైక్ నెల్లుట్ల బ్రిడ్జి వద్ద ఢీకొట్టడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లికి చెందిన జర్నలిస్టు చిలగాని విజయ్ సతీమణి శోభారాణి ఇటీవల మృతిచెందగా శుక్రవారం నిర్వహించిన దశదిన కర్మకు ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి హాజరై ప్రగాఢ సంతాపం తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు ఉన్నారు.

ఆర్థిక సాయం

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి గ్రామంలో శుక్రవారం వద్దుల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలియగానే సర్పంచ్ ఏదునూరి రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.రెండు వేలు అందజేశారు. రచ్చ రవీందర్ తదితరులు ఉన్నారు.

చెక్కు అందజేత

దేవరుప్పుల: కామారెడ్డిగూడెంలో గుండె సంబంధిత వ్యాధి చికిత్స పొందిన మహేందర్‌కు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శుక్రవారం సర్పంచ్ అంజమ్మ అందజేశారు.

విరాళం అందజేత

బచ్చన్నపేట: మండలంలోని బచ్చన్నపేట శివారు గ్రామమైన ఎద్దుగూడెం గ్రామంలో ముదిరాజ్ కులస్తులు నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయ నిర్మాణానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, సామాజిక సేవా కర్త ముక్కెర తిరుపతిరెడ్డి రూ.10 వేల శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముక్కెర కరుణాకర్‌రెడ్డి, ఉమ్మెంతల మల్లారెడ్డి, నీల రమేష్, బాల్‌రెడ్డి, తేలు అంజయ్య, హరీష్, ప్రభాకర్ పలువురు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

జనగామ రూరల్: పట్టణంలోని గందం యాదగిరి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో పవన్‌కల్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరుపేదలు, సంచార జాతుల వారికి అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో గాదం వెంకటేష్, నరేష్, మహేష్, ప్రసాద్, భాస్కర్, రాజశేఖర్, శంకర్, నరేంద్ర, రంజిత్, సాయి, దిలీప్, నలిన్, రోహిత్, నాని, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

అంజనేయ సేవా సమితి ఆధ్వర్యంలో..

పట్టణంలోని పట్టురి శ్రీనివాస్ సావిత్రి కుమారుడు సాయిరాం పుట్టిన రోజు సందర్భంగా శ్రీ అంజనేయ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక రాజరాజేశ్వరా అనాథాశ్రమానికి 25 కేజీల బియ్యం అందజేశారు. అలాగే రైల్వే స్టేషన్ ప్రాంతంలోని పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దిలీప్‌రెడ్డి, శివకుమార్, శ్రీనివాస్, రామకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దంపతులకు గాయాలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని చంద్రుతండా వద్ద బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలో ముసారి రాజేశ్వరరావు, విజయ దంపతులు గాయపడ్డ సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. రఘునాథపల్లి మండలం శివాజీనగర్‌కు చెందిన రాజేశ్వరరావు, అతని భార్య విజయతో కలిసి బైక్‌పై వ్యక్తిగత పనులపై స్టేషన్‌ఘన్‌పూర్‌కు వచ్చాడు. రాత్రి తిరిగి ఇద్దరు శివాజీనగర్‌కు వెళ్తుండగా శివాజీనగర్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. స్థానికులు ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

మండల సభలో మూకుమ్మడి నిరసన

- రఘునాథపల్లిలో సర్పంచ్‌ల ఆందోళన
- పోడియం వద్ద అధికార, ప్రతిపక్ష సభ్యుల నిరసన
- అప్పులపాలయ్యామని ఆవేదన



ఆందోళన చేస్తున్న సర్పంచ్‌లు

రఘునాథపల్లి: పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడంపై అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా నిరసన వ్యక్తం చేశారు. అరకొర వేతనాలు ఉన్న పంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంపై పార్టీలకతీతంగా సర్పంచ్‌లు పోడియం వద్ద ఆందోళన చేపట్టారు. దీంతో ఎంపీపీ మేకల వరలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగిన మండల సభ రసాబాసగా మారింది. పంచాయతీ కార్మికులు, వారి కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నాయి, ఏం సమాధానం చెప్పాలో అర్థం కావడం లేదని పలువురు సర్పంచ్‌లు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మండల సభకు అధికారులు గైర్హాజరు కావడంపైనా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు విమర్శలు గుప్పించారు. చేసిన పనులకు బిల్లులు రావడం లేదని, అప్పులు తెచ్చి పనులు చేశామని, వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. పిట్టలగూడెం నుంచి భాంజీపేటకు వేసే బీటీ రోడ్డు నిర్మాణంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎంపీటీసీ రచ్చ సోమనాథ్ పోడియం వద్ద బైఠాయించారు. అధికార ప్రతిపక్ష పార్టీల సభ్యులు నిరసన గళం వినిపించడంతో అధికారులు విస్మయానికి గురయ్యారు. జిల్లా పరిషత్ మీటింగుల్లో ప్రస్తావించిన సమస్యలు పరిష్కారం కావడం లేదని, అధికారుల వైఖరితో జెడ్పీ సమావేశాలకు వెళ్లడం లేదని జిల్లా జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు, స్థానిక జెడ్పీటీసీ బొల్లం అజయ్ మండల సభలో పేర్కొన్నారు. జెడ్పీ మీటింగ్‌లకు మంత్రి రావడం లేదని చెప్పారు. అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదని, ఇక తగ్గేది లేదన్నారు.



బైఠాయించిన ఎంపీటీసీ సోమనాథ్

భూములు రీ సర్వే చేయాలి

మండలంలోని మేకలగట్టు, ఖిలాషాపూర్, మండలగూడెం రెవెన్యూ పరిధిలోని గ్రామాల్లోని భూములు రీ సర్వే చేయాలని, గ్రామాల్లో ప్రజా అవసరాల మేరకు మట్టి తరలింపునకు అనుమతులు ఇవ్వాలని మండల సభ తీర్మానించింది. ఎంపీడీఓ హసీం, తహసీల్దార్ అన్వర్, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం సారయ్య, ఎంపీటీసీలు శాగ నాగరాజు, రచ్చ సోమనాథ్, అల్లిబిల్లి కష్ణ, తూడి విజయ, దెవేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ షబ్బీర్, సర్పంచ్‌లు పోకల శివకుమార్, కొయ్యడ మల్లేష్, ఉత్తెపు ఉమారాణి, హయతలి, ముప్పిడి శ్రీధర్, రాంరెడ్డి, బిర్రు లక్ష్మి, పద్మ, సుశీల, యాదగిరి, బన్ సూర్య పాల్గొన్నారు.